క్లుప్తంగా

కంచె ఏర్పాటు చేయాలి

బచ్చన్నపేట: గ్రామాల్లో రోడ్లకు ఇరువైపులా నాటిన మొక్కల చుట్టూ పిచ్చి మొక్కలను తొలగించి కంచెలను ఏర్పాటు చేయాలని ఎంపీడీఓ రఘురామకృష్ణ అన్నారు. గురువారం పలు గ్రామాల్లో ఆయన పర్యటించి వన నర్సరీలు, పల్లె ప్రగతి పనులను పరిశీలించారు. పంచాయతీ కార్యదర్శులు, జీపీ సిబ్బంది పలువురు పాల్గొన్నారు.

పనులు ప్రారంభం

బచ్చన్నపేట: మండలంలోని బండనాగారంలో నూతనంగా దుర్గామాత ఆలయ నిర్మాణ పనులను చేపట్టినట్లు సర్పంచ్ శివరాత్రి కవితరాజనర్సు తెలిపారు. గురువారం సర్పంచ్ మాట్లాడుతూ గ్రామస్తుల సంక్షేమార్థం ఆలయ నిర్మాణాన్ని చేపట్టామన్నారు. నిర్మాణానికి దాతలు ముందుకురావాలని కోరారు. నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం



రఘునాథపల్లి: మండలంలోని కోడూర్ గ్రామానికి చెందిన పాత్రికేయుడు చిట్యాల స్వామికి హైదరాబాద్‌లోని యశోద ఆస్పత్రిలో ఇటీవల గుండె శస్త్ర చికిత్స జరిగింది. గురువారం రఘునాథపల్లి ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో సహచర మండల పాత్రికేయులు కోడూర్ చేరుకొని స్వామిని పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా బాధితుడికి రూ.10 వేల ఆర్థికసాయం అందజేశారు. పాత్రికేయులు తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి..



తరిగొప్పుల: బొంతగట్టునాగారం గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ పార్టీ మాజీ గ్రామశాఖ అధ్యక్షుడు ఆకుల తిరుపతి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. కాగా, మండల అధ్యక్షుడు పింగిళి జగన్‌మోహన్‌రెడ్డి బాధిత కుటుంబసభ్యులను గురువారం పరామర్శించి రూ.10వేల ఆర్థిక సాయం అందజేశారు. జొన్నగోని సుదర్శన్‌గౌడ్, కుర్రె మలయ్య, చిలువేరు లింగం, అర్జుల మధుసూదన్‌రెడ్డి, సంజీవ, రాజయ్య, రాజేశ్వర్‌గౌడ్, రాజయ్య, సత్తయ్య, పోషయ్య పాల్గొన్నారు.

కొవ్వొత్తుల ర్యాలీ



పాలకుర్తి టౌన్: గిరిజన పీజీ వైద్య విద్యార్థిని ప్రీతి మృతికి సంతాపంగా గురువారం రాత్రి పాలకుర్తి మండల కేంద్రంలో గిరిజనులు, ప్రజాప్రతినిధుల ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో శాంతి ర్యాలీని నిర్వహించారు. ప్రీతి మృతికి కారకుడైన సైఫ్‌ను ఉరి తీయాలని, బాధ్యులైన హెచ్‌ఓడీ, ప్రిన్సిపాల్‌పై కఠిన చర్యలు తీసుకోవాలిని డిమాండ్ చేశారు. డాక్టర్ రవి రాథోడ్, తహసీల్దార్ పాల్‌సింగ్, ఎంపీపీ నల్లా నాగిరెడ్డి, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు పసునూరి నవీన్, సర్పంచ్ వీరమానేని యాకాంతారావు, యాకుబ్‌నాయక్ పాల్గొన్నారు.

అన్నదానం

జనగామ రూరల్: పట్టణానికి చెందిన పాలకుర్తి సోమలక్ష్మి జ్ఞాపకార్థం సోదరుడు బోడ్ల రామాంజనేయులు, కుటుంబ సభ్యులు అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్థానిక రైల్వేస్టేషన్ ప్రాంతంలో అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంతెన మణి, వంగబీమ్‌రాజ్, వెంకన్న, నర్సింహులు, లఖాన్ సింగ్, కొత్తపల్లి సుధాకర్, ప్రకాష్, పాల్గొన్నారు.

ఎద్దుగూడెంలో పోచమ్మ బోనాలు

బచ్చన్నపేట: మండలంలోని ఎద్దుగూడెంలో పోచమ్మ దేవతకు బోనాలు, విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు సర్పంచ్ వడ్డెపల్లి మల్లారెడ్డి తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ గ్రామంలో నూతనంగా నిర్మించిన దేవాలయంలో ఈ నెల 25 నుంచి 29వరకు జరిగే ఉత్సవాల్లో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ మేరకు ఆహ్వాన పత్రికలను పంపిణీ చేశారు.

'ఎమ్మెల్సీ అభ్యర్థి చెన్నకేశవరెడ్డిని గెలిపించాలి'

జనగామ రూరల్: పీఆర్టీయూ ఉపాధ్యాయ సంఘం ఎమ్మెల్సీ అభ్యర్థి అయిన గుర్రం చెన్నకేశవరెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని పీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు కొల్ల మహిపాల్ కోరారు. గురువారం మండల శాఖ అధ్యక్షుడు బి.శ్రీనివాస్ ఆధ్వర్యంలో పట్టణంలోని పలు పాఠశాలల్లో ఎన్నికల ప్రచారం ముమ్మరంగా నిర్వహించారు. ఎల్లారెడ్డి, జలీల్, నరేందర్, నర్సింహారెడ్డి, యాదగిరి, రాయచంద్రం తదితరులు పాల్గొన్నారు.

గ్యాస్ ధరలు తగ్గించాలి



పాలకుర్తి టౌన్: నిరసన తెలుపుతున్న సంపత్‌రెడ్డి, నాయకులు, కార్యకర్తలు



స్టేషన్‌ఘన్‌పూర్: నిరసన తెలుపుతున్న కాంగ్రెస్ నాయకులు

పాలకుర్తి టౌన్: రాష్ట్రంలో కేంద్ర ప్రభుత్వం పెంచిన వంట గ్యాస్ ధరలు వెంటనే తగ్గించాలిని జిల్లా బీఆర్‌ఎస్ అధ్యక్షుడు, జెడ్పీ చైర్మన్ పాగల సంపత్‌రెడ్డి డిమాండ్ చేశారు. గురువారం పాలకుర్తి రాజీవ్ చౌరస్తాలో పాలకుర్తి నియోజకవర్గ స్థాయిలో బీఆర్‌ఎస్ పార్టీ ఆధ్వర్యాన కేంద్రప్రభుత్వం గ్యాస్ ధరను పెంచినందుకు నిరసనగా ప్రధాని మోదీ దిష్టిబొమ్మను దహనం చేసి ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా సంపత్‌రెడ్డి మాట్లాడుతూ పెట్రోల్, డీజిల్ , నిత్యావసర సరకుల ధరలు పెంచి పేదవాడి నడ్డి విరిగేలా కేంద్రం వ్యవహరిస్తుందన్నారు. ధర్నాలో బీఆర్‌ఎస్ పార్టీ మండలాల అధ్యక్షులు పసునూరి నవీన్, సిందె రామోజీ, ఎంపీపీలు నల్లా నాగిరెడ్డి, జినుగు, అనిమిరెడ్డి, దేవస్థానం చైర్మన్ వెనుకదాసుల రామచంద్రయ్యశర్మ, జెడ్పీటీసీలు పుస్కూరి శ్రీనివాస్‌రావు, శ్రీనివాస్‌తోపాటు తదితరలు పాల్గొన్నారు.

పేదల జీవితాలతో చెలగాటమాడుతున్న కేంద్రం

స్టేషన్‌ఘన్‌పూర్: ఇష్టారాజ్యంగా నిత్యావసర వస్తువుల ధరలను పెంచుతూ కేంద్ర ప్రభుత్వం పేదల జీవితాలతో చెలగాటం ఆడుతుందని జిల్లా పరిషత్ చైర్మన్ పాగాల సంపత్‌రెడ్డి అన్నారు. కేంద్ర ప్రభుత్వం గ్యాస్ సిలిండర్ ధరలను పెంచడాన్ని నిరసిస్తూ బీఆర్‌ఎస్ పార్టీ ఆధ్వర్యంలో డివిజన్ కేంద్రంలోని బస్టాండ్ వద్ద జాతీయ రహదారిపై గురువారం నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వానికి, నరేంద్రమోదీకి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కందుల రేఖ, స్థానిక సర్పంచ్ తాటికొండ సురేష్‌కుమార్, ఎంపీటీసీ గన్ను నర్సింహులు, మండల పార్టీ అధ్యక్షుడు మాచర్ల గణేష్, నాయకులు చల్లా చందర్‌రెడ్డి, నాగరబోయిన యాదగిరి, అక్కినపెల్లి బాలరాజు, కనకం గణేష్, గట్టు రమేష్, లకావత్ చిరంజీవి, చిగురు సరిత, బొల్లు లక్ష్మి, జ్యోతిరెడ్డి, పావని పాల్గొన్నారు.

రూ.500లకే గ్యాస్ సిలిండర్ అందించాలి

స్టేషన్‌ఘన్‌పూర్: పేదలకు రూ.500లకే గ్యాస్ సిలిండర్‌ను అందించాలని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఘన్‌పూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ సింగపురం ఇందిర అన్నారు. కేంద్ర ప్రభుత్వం గ్యాస్ సిలిండర్ ధరను పెంచడాన్ని నిరసిస్తూ డివిజన్‌కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుంచి బస్టాండ్ వరకు ర్యాలీ తీశారు. బస్టాండ్ వద్ద జాతీయ రహదారిపై రాస్తారోకో చేపట్టి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిరుపేదలు, మహిళల సమస్యల్ని పట్టించుకోవడం లేదన్నారు. పేదలకు ఎన్నో సంక్షేమ పథకాలను చేపడుతున్నామని చెప్పే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గ్యాస్ సిలిండర్ ధర విషయంలో ఏమి సమాధానం చెబుతాయన్నారు. కార్యక్రమంలో పీసీసీ సభ్యుడు గంగారపు అమృతరావు, మండల పార్టీ అధ్యక్షుడు జూలకుంట్ల శిరీష్‌రెడ్డి, లింగాజీ, దిలీప్‌రెడ్డి, ఎల్లయ్య, వెంటయ్య, నాగయ్య, పద్మ తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ నిరసన..

పెంచిన గ్యాస్ ధరలను తగ్గించాలని డిమాండ్ చేస్తూ సీపీఐ మండల కమిటీ ఆధ్వర్యంలో డివిజన్ కేంద్రంలో రాస్తారోకో చేపట్టి నిరసన తెలిపారు. సీపీఐ మండల కార్యదర్శి తోట రమేష్, నాయకులు సముద్రాల రాజు, గాండ్ల అజయ్, యాదగిరి, రోశయ్య, నాగరాజు, ఐలయ్య పాల్గొన్నారు.

'మోదీ ప్రభుత్వాన్ని గద్దెదింపాలి'

జఫర్‌గఢ్: ప్రజలపై భారాలు మోపుతున్న మోదీ ప్రభుత్వాన్ని గద్దె దింపాలని సీపీఐ జిల్లా కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే సిహెచ్ రాజారెడ్డి కోరారు. గ్యాస్ సిలిండర్ ధర పెంపును నిరసిస్తూ సీపీఐ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో మోదీ దిష్టిబొమ్మను గురువారం దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం ప్రజలపై పెను భారాలు మోపుతున్నదన్నారు. ఇప్పటికే పెరిగిన నిత్యావసర సరుకుల ధరలతో పాటు గ్యాస్, పెట్రోల్ ధరలతో ప్రజలు సతమతమవుతుంటే మళ్లీ గ్యాస్ ధరలు పెంచడం దారుణమన్నారు. పార్టీ మండల కార్యదర్శి జువారి రమేష్, బొమ్మినేని వెంకట్‌రెడ్డి, మండల గట్టుమల్లు, మంద బుచ్చయ్య, జాఫర్, వెంకన్న, ప్రకాశ్, కలకోట ప్రభాకర్, శోభ, వెంకటయ్య, యాదగిరి ఉన్నారు.



స్టేషన్‌ఘన్‌పూర్: నిరసన తెలుపుతున్న బీఆర్‌ఎస్ నాయకులు



నిరసన చేపడుతున్న సీపీఐ నాయకులు



జఫర్‌గఢ్: మోదీ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న సీపీఐ నాయకులు

సన్మానం

దేవరుప్పుల: మొదటిసారిగా పాలకుర్తి నియోజకవర్గానికి వచ్చిన కాంగ్రెస్‌పార్టీ రాష్ట్ర ఇన్‌చార్జ్ మాణిక్‌రావు ఠాక్రేను దేవరుప్పుల మండలపార్టీ అధ్యక్షుడు పెద్ది కృష్ణమూర్తిగౌడ్ శాలువాతో ఘనంగా సన్మానించారు. ఆయన వెంట టీపీసీసీ సభ్యుడు లకావత్ లక్ష్మీనారాయణనాయక్, ఎస్సీసెల్ జిల్లా అధ్యక్షుడు నల్లా శ్రీరాములు ఉన్నారు.

మోసం చేస్తే సహించేది లేదు

జనగామ రూరల్: ఇందిరమ్మ లబ్ధిదారులను మోసం చేస్తే సహించేది లేదని ఎస్పీఆర్టీ జిల్లా అధ్యక్షుడ పాముకుంట్ల చందు అన్నారు. గురువారం ఐలమ్మనగర్‌లో సమస్యలు పరిష్కరించాలని కోరుతూ లబ్ధిదారులు చేపట్టిన దీక్షలకు చందు మద్దతు తెలిపి మాట్లాడారు. ఇందిరమ్మ లబ్ధిదారులకు న్యాయం చేయాలని కోరారు. మహిళలు, మైసమ్మ, శ్రీదేవి, వరలక్ష్మి, అరుణ, ఉప్పలమ్మ, రజిత, భాగ్యలక్ష్మి, శారద, ఉమ తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న సైన్స్ ఫెయిర్

స్టేషన్‌ఘన్‌పూర్: డివిజన్ కేంద్రంలోని సేయింట్ థామస్ హైస్కూల్‌లో గురువారం పాఠశాల విద్యార్థులచే నిర్వహించిన ల్యాంగ్వేజ్, సైన్స్‌ఫేర్ కార్యక్రమం అందరినీ ఆకట్టుకుంది. పాఠశాలకు చెందిన మొత్తం 352 మంది విద్యార్థులు తెలుగు, హిందీ, ఇంగ్లిష్, గణితం, సైన్స్, సోషల్‌కు సంబంధించిన ఎగ్జిబిట్స్‌ను ప్రదర్శించగా తల్లిదండ్రులు హాజరై తిలకించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ జాన్‌బన్నీ, వైస్ ప్రిన్సిపాల్ ఇవాన్‌జాన్ మాట్లాడారు. విద్యార్థుల్లో చదువుతో పాటు సృజనాత్మకతను పెంపొందించేలా సైన్స్ ఫెయిర్ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. ఉత్తమ ఎగ్జిబిట్లకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు వేళ్ళ సురేందర్, సిద్దోజు శ్రీనివాసచారి, శోభన్, రాజు, కల్పన, అనూష, నతానియల్, సరిత పాల్గొన్నారు.

సీసీ రోడ్లు, డ్రెయినేజీ నిర్మించాలి



పంచాయతీ కార్యదర్శిని చుట్టుముట్టిన మహిళలు

రఘునాథపల్లి: మా వార్డుల్లో సీసీ రోడ్లు, డ్రెయినేజీ నిర్మించాలని మండల కేంద్రానికి చెందిన 2, 9వ వార్డులకు చెందిన మహిళలు గురువారం రఘునాథపల్లి పంచాయతీ కార్యదర్శిని చుట్టుముట్టారు. అధ్వానంగా మారిన వార్డుల్లో మౌలిక వసతుల కల్పనలో జాప్యం చేయడంపై వారు నిరసన వ్యక్తం చేశారు. పంచాయతీ కార్యాలయానికి చేరుకొని కార్యాలయంలో ఉన్న కార్యదర్శిని చుట్టుముట్టి తమ వార్డుల్లో శిథిలమైన సీసీ రోడ్ల స్థానాల్లో వెంటనే నూతన సీసీ రోడ్లు వేయాలని, డ్రెయినేజీ నిర్మించాలని పట్టుబట్టారు. సమస్య పంచాయతీ పాలకవర్గం దృష్టికి తీసుకెళ్తానని వారి నుంచి కార్యదర్శి వినతి పత్రం స్వీకరించడంతో నిరసన విరమించి వెనుదిరిగారు. వార్డు సభ్యురాలు భాగ్య, యాదలక్ష్మి, రాంబాయి, సాగర్ పాల్గొన్నారు.

దేశాయితండాలో 'కంటివెలుగు'



కంటి వెలుగును ప్రారంభించిన జెడ్పీ చైర్మన్

చిల్పూరు: కంటి వెలుగు కార్యక్రమాన్ని అధికారులు దిగ్విజయంగా పూర్తిచేయాలని జెడ్పీ చైర్మన్ పాగాల సంపత్‌రెడ్డి అన్నారు. మండలంలోని దేశాయితండా గ్రామ పంచాయతీ కార్యాలయంలో గురువారం కంటి వెలుగు శిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో సర్పంచ్ భూక్య సోనియా, తహసీల్దార్ విమల, ఎంపీఓ మధుసూదన్, ఎంపీటీసీ భూక్య యాదగిరి, ఉప సర్పంచ్ భూక్య శ్రీను, పంచాయతీ కార్యదర్శి రాజు, మెడికల్ ఆఫీసర్ మౌనిక, డాక్టర్ రాజమౌళి, హెచ్ఈఓ బుచ్చిరెడ్డి ఆశ, అంగన్‌వాడీలు పాల్గొన్నారు.

ఈజీఎస్ పనులపై సమీక్ష



మాట్లాడుతున్న ఎంపీపీ నల్లనాగిరెడ్డి

పాలకుర్తి: ఎలాంటి అవకతవకలు లేకుండా మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పనులు చేపట్టినట్లు పీడీ గూడూరు రాంరెడ్డి తెలిపారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ నల్లా నాగిరెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశం ఆయన మాట్లాడారు. 14వ విడత సామాజిక అభివృద్ధి పనులపై సమీక్ష చేస్తున్నట్లు తెలిపారు. శుక్రవారం వరకు అన్ని గ్రామాల్లో ఉన్న సోషల్ ఆడిట్ వివరాలు తెలియజేస్తామని అన్నారు. సుమారు 3,761 పనులను రూ. 18 కోట్ల వ్యయంతో చేపట్టామని తెలిపారు. ఎంపీడీఓ అశోక్, జెడ్పీటీసీ పుస్కూరి శ్రీనివాసరావు, ఈజీఎస్ ఏపీఎం మంజుల తదితరులు పాల్గొన్నారు.

గణపతి పూజ



లింగాలఘణపురం: మండలంలోని రామచంద్రగూడెం ఆంజనేయస్వామి ఆలయంలో నేడు (శుక్రవారం) ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన కార్యక్రమ నేపథ్యంలో గురువారం గణపతి పూజ నిర్వహించారు. వేదపండితులు సంపత్‌కుమారాచార్యులు వేదమంత్రోచ్ఛారణలతో రక్షాబంధన్, అంకురార్పణ చేశారు. సర్పంచ్ వాణిపురేందర్‌రెడ్డి, కమిటీ చైర్మన్ సురేందర్‌రెడ్డి, ఉపసర్పంచ్ సత్యనారాయణ, రాంరెడ్డి, శివారెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఉత్సవాలకు ఆహ్వానం



చిల్పూరు: ఈనెల 5 నుంచి 7వ తేదీ వరకు మండల కేంద్రంలో నిర్వహించే చిల్పూరుగుట్ట శ్రీరేణుకా ఎల్లమ్మ ఆలయ ఉత్సవాలకు రావాలని గురువారం ఎమ్మెల్సీ కడియం శ్రీహరిని ఆలయ అధ్యక్షుడు నారగోని రాజు, ఉపాధ్యక్షుడు సట్ల లింగయ్య ఆహ్వానించారు. యువజన సంఘం అధ్యక్షుడు నారగోని రవిచంద్ర, గౌడ సంఘం అధ్యక్షుడు మాచర్ల ప్రవీణ్, పంతం రాజు, మాచర్ల స్వామి, వెంకట్రాం, కొంరయ్య, రాజు, మల్లయ్య, డిష్‌వెంకన్న, చంద్రమౌళి, పరమేశ్వర్, పొన్నం కుమారస్వామి, తౌటి సునీల్, రంజిత్, కొంరయ్య ఉన్నారు.

అంబులెన్స్ సేవలు ప్రారంభం

జనగామ రూరల్: జిల్లా ఆస్పత్రిలో సేవాలాల్ కమిటీ ఆధ్వర్యాన ఏర్పాటు చేసిన ఉచిత అంబులెన్స్ సేవలను గురువారం డాక్టర్ సుగుణాకర్‌రాజు చేతుల మీదుగా ప్రాంభించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు ధరావత్ శంకర్ ఆధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో సుగుణాకర్ మాట్లాడుతూ ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారిని రక్షించడానికి అబులెన్స్ సేవలు ఎంతగానో ఉపయోగపడుతాయని అన్నారు. సమావేశంలో నాయకులు భూక్య రాజు, మహేందర్, రంగ్యా నాయక్, సృజన్, అనిల్, అశోక్, రాజేందర్, నవీన్, వెంకటేష్‌తోపాటు తదితరులు పాల్గొన్నారు.



అంబులెన్స్‌ను ప్రారంభిస్తున్న సుగుణాకర్ రాజు

జోడో యాత్రను విజయవంతం చేయండి



మాట్లాడుతున్న వెంకట్‌రెడ్డి

బచ్చన్నపేట: కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ చేపట్టిన హాథ్‌సే హాథ్ జోడో యాత్రకు అందరూ మద్దతు తెలుపాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వంచ వెంకట్‌రెడ్డి కోరారు. గురువారం మండలంలోని కొడవటూర్ శ్రీసిద్దేశ్వరాలయంలో పూజ చేసి యాత్ర వివరాలను వెల్లడించారు. ఈ సందర్భంగా వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ ఈ నెల 4వ తేదీన మండలంలోని బసిరెడ్డిపల్లి, కొడవటూర్, లక్ష్మాపూర్, బండనాగారం, కొడవటూర్ గ్రామాల్లో మొదటి విడత పాదయాత్రను చేపడుతున్నట్లు తెలిపారు. నాయకులు నారాయణరెడ్డి, ఎల్లయ్య, మహాత్మాచారి, శ్రీనివాస్, కరుణాకర్‌రెడ్డి, ప్రవీణ్, భూపాల్ పాల్గొన్నారు.

వైభవంగా ఎదుర్కోలు

చిల్పూరు: గురువారం బుగులు వేంకటేశ్వరస్వామి కల్యాణాన్ని పురస్కరించుకొని గురువారం నిత్యనిధి హోమం, ఎదుర్కోలు కార్యక్రమాన్ని అర్చకుల వేదమంత్రాల నడుమ వైభవంగా నిర్వహించారు. ఆలయ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు–కిరణ్మయి దంపతులు, ఇన్‌చార్జ్ ఈఓ వెంకట్రావు, అర్చకులు రవీందర్‌శర్మ, రంగాచార్యులు, కృష్ణమాచార్యులు, కేశవాచార్యులు, పవన్‌కుమారాచార్యులు, సిబ్బంది పాల్గొన్నారు.



విగ్రహ ధ్వంసం పిరికిపంద చర్య



మాట్లాడుతున్న చింతకింది శ్రీహరి

దేవరుప్పుల: పెద్దవంగర మండలం అవుతాపురంలో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహాన్ని ధ్వంసం చేయడం పిరికిపంద చర్య అని వైఎస్సార్‌టీపీ జిల్లా ప్రధానకార్యదర్శి చింతకింది శ్రీహరి అన్నారు. గురువారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఆదేశానుసారం బీఆర్‌ఎస్ నాయకులు వైఎస్సార్ విగ్రహాన్ని ధ్వంసం చేశారని ఆరోపించారు. ఒక్క విగ్రహాన్ని ధ్వంసం చేస్తే పాలకుర్తి నియోజకవర్గంలో వెయ్యి విగ్రహాలను ఏర్పాటు చేస్తామన్నారు. వైఎస్ షర్మిలను రాజకీయంగా ఎదుర్కోలేక వైఎస్సార్ విగ్రహాలపై దాడి చేయడం హేయమైన చర్య అని అన్నారు. రానున్న రోజుల్లో ప్రజలు తగిన గుణపాఠం చెబుతారన్నారు. ఈ కార్యక్రమంలో కార్యకర్తలు పాల్గొన్నారు.

నియోజకవర్గమే దేవాలయం



కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే రాజయ్య

స్టేషన్‌ఘన్‌పూర్/రఘునాథపల్లి/లింగాలఘణపురం: నియోజకవర్గమే దేవాలయమని, ప్రజలే దేవుళ్లని, వారి ఆశీర్వాదంతోనే పేద దళిత కుటుంబంలో జన్మించిన తాను ఈ స్థాయికి ఎదిగానని స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య అన్నారు. ఘన్‌పూర్ డివిజన్ కేంద్రంలో ఎమ్మెల్యే రాజయ్య జన్మదిన వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ముందుగా ఎమ్మెల్యే రాజయ్య, ఆయన సతీమణి ఫాతిమామేరీ, కుటుంబ సభ్యులు స్థానిక ఆర్‌సీఎం చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. సాయంత్రం ఈఆర్‌ఎల్ గార్డెన్స్‌లో ఏర్పాటు చేసిన జన్మదిన వేడుకల్లో ఎమ్మెల్యే పాల్గొని కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు ఎమ్మెల్యేకు పుష్పగుచ్ఛాలు అందించి శాలువాలతో సత్కరించి గజమాలలు వేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. అలాగే స్టేషన్‌ఘన్‌పూర్ బస్టాండ్ వద్ద మండల పార్టీ అధ్యక్షుడు మాచర్ల గణేష్‌గౌడ్ ఆధ్వర్యాన అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జెడ్పీ చైర్మన్ పాగాల సంపత్‌రెడ్డి హాజరై కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. రఘునాథపల్లి, లింగాలఘణపురం మండలాల్లో ఎమ్మెల్యే రాజయ్య జన్మదిన వేడుకలను పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో శ్రీరాములు, బాలరాజు, నర్సింహులు, రమేష్, చిరంజీవి, రమేష్‌యాదవ్, రాంరెడ్డి, ప్రకాష్‌రెడ్డి, శ్రీనివాసు, సైదులు, చేవెల్లి సంపత్, శ్రీశైలం, భాగ్యలక్ష్మితోపాటు తదితరులు పాల్గొన్నారు.

పల్లెల్లో జోరుగా 'రియల్' దందా

- అనుమతులు లేకుండానే లే ఆవుట్లు చేసి పాట్ల విక్రమం
- చోద్యం చూస్తున్న అధికారులు



మండలకేంద్రంలో వెలసిన అక్రమ వెంచర్

తరిగొప్పుల: మండల వ్యాప్తంగా రియల్ ఎస్టేట్ దందా జోరుగా సాగుతోంది. మండలంలోని పలు గ్రామాల్లో దీనికి అడ్డూ అదుపులేకుండా పోతోంది. రియల్ ఎస్టేట్ వ్యాపారులు రైతుల నుంచి తక్కువ ధరకు వ్యవసాయ భూములను కొనుగోలు చేసి ఎలాంటి అనుమతులు తీసుకోకుండానే లేఆవుట్లు చేసి, పాట్లను విక్రయిస్తున్నారు. వ్యవసాయ భూమిని వ్యవసాయేతర భూమిగా మార్చిడి చేసేందుకు రెవెన్యూ శాఖ నుంచి నాలా కన్వర్షన్ చేసుకోవాల్సి ఉంటుంది. అనంతరం గ్రామపంచాయతీ అనుమతి పొందాలి. ఒక విస్తీర్ణంలో లేఅవుట్ చేయాలంటే 10–15 శాతం స్థలాన్ని బడి, గుడి, పార్కు కోసం విడిచిపెట్టి గ్రామపంచాయతీకి అప్పగించాల్సి ఉంటుంది. 30 అడుగుల వెడల్పుతో రోడ్డును నిర్మించాలి. అయితే రియల్ వ్యాపారులు ఈ నిబంధనలకు తూట్లు పెడుతూ వ్యవసాయ భూములను ప్లాట్లుగా చేసి అమాయకులకు విక్రయించి ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతూ జేబులు నింపుకుంటున్నారు. రెవెన్యూ అధికారుల అండదండలతో ఒక్కో ప్లాటును 5, 6 గుంటలుగా చేసి వ్యవసాయ భూములుగానే రిజిస్ట్రేషన్ చేయిస్తున్నారు. పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న అక్రమ వెంచర్లపై చర్యలు తీసుకోవాల్సిన అధికారులు చూసి చూడనట్లుగా వ్యవహరించడం పట్ల విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

నోటీసులు జారీ చేశాం..



గ్రామపంచాయతీ అనుమతులు తీసుకోకుండా ఏర్పాటు చేసిన అక్రమ వెంచర్ల యాజమాన్యానికి నోటీసులు అందజేశాం. త్వరలోనే వారిపై చర్యలు తీసుకుంటాం. డోజర్‌తో హద్దు రాళ్ల తొలగించడం జరుగుతుంది.

–భాగ్యలక్ష్మి, పంచాయతీ కార్యదర్శి, తరిగొప్పుల

అభినందనీయం



మాట్లాడుతున్న ఆశయ్య

జనగామ రూరల్: మునుగోడు ఎన్నికల్లో ప్రభుత్వం ఇచ్చిన హామీలో భాగంగా రజకులకు ధోబీఘాట్ల నిర్మాణానికి ప్రభుత్వ ఉత్తర్వులు విడుదల చేయడం అభినందనీయమని రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పైళ్ల ఆశయ్య అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలో పూసలభవన్‌లో జిల్లా అధ్యక్షుడు మైలారం వెంకటేశ్వర్లు అధక్షతన జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆశయ్య మాట్లాడారు. ధోబీఘాట్ల పనులు వెంటనే ప్రారంభించి త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు. ఈ సమావేశంలో వెంకటేశ్వర్లు, గట్టేషం, రంగయ్య, నరసింహ, యాకమ్మ, మంజుల, ఐలయ్య, శ్రీనివాస్, ఎల్లయ్య, రాజు తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ శ్రేణుల సంబురాలు



సంబురాల్లో బీజేపీ నాయకులు

పాలకుర్తి: ఈశాన్యరాష్ట్రాలు త్రిపుర, నాగాలాండ్, మేఘాలయ అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో బీజేపీ గెలుపొందడంతో గురువారం రాత్రి మండల కేంద్రంలోని రాజీవ్ చౌరస్తాలో బీజేపీ శ్రేణులు సంబురాలు నిర్వహించారు. టపాసులు కాల్చి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు దొంగరి మహేందర్, మండల అధ్యక్షుడు కమ్మగాని శ్రీకాంత్‌గౌడ్, రవికుమార్, సంపత్, నిరంజన్‌రెడ్డి, రామారావు, సోమేశ్వర్ తదితరులు పాల్గొన్నరు.